RNI-TELTEL/2017/72695
11 జూన్ 2023
# శుభ తెలంగాణ
ఆదివారం | మేడ్చల్
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
సంపుటి : 6, సంచిక :96
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in
Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## మళ్లీ సోమేశ్ పెత్తనం!

### ఆయన చెప్పినోళ్లకే బదిలీల్లో ప్రాధాన్యం

ప్రతి వ్యవహారంలోనూ ఆయన మార్క్

ఆయన చెప్పినోళ్లకే బదిలీల్లో ప్రాధాన్యం

సీఎస్ కు వెళ్లేది సమాచారం మాత్రమే?

ధరణి, లిక్కర్, కమర్షియల్ టాక్స్ సార్ కంట్రోల్ లోకే!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో మాజీ సీఎస్ సోమేశ్ పెత్తనం మళ్లీ మొదలైంది. ప్రభుత్వ కార్యక్రమాల్లో.. అధికారుల బదిలీలు, ఇతర నిర్ణయాల్లో ఆయన మాటనే చెల్లుబాటు అయ్యేలా చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. రాష్ట్ర పరిపాలన వ్యవహారాలు , సెక్రెటేరియేట్ నిర్ణయాల్లో సీఎస్ కు సమాచారం ఇచ్చి.. తీసుకోవాల్సిన నిర్ణయాలు కూడా ముందు ఆయన వద్దకే వెళు_్తన్నాయని సమాచారం. ఆయన ఓకే అంటేనే ఫైల్ ముందుకు కదులుతోందని తెలుస్తోంది. సారు వద్దంటే ఆ ఫైలు పక్కన పెట్టేయాల్సిందేనని సెక్రటరీ స్థాయి అధికారులే చెబుతున్నారు. మూడేళ్లకు పైగా లాంగ్

వివరాలు 2లో..

## కేంద్రానికి రెజ్లర్ల అల్టిమేటం!

- తమ డిమాండ్లను నెరవేర్చకుంటే ఆసియా గేమ్స్ ను బహిష్కరిస్తామన్న రెజ్లర్లు
- తాము మానసికంగా అనుభవిస్తున్న బాధలను అర్థం చేసుకోలేరంటూ ఆవేదన
- ఈ వివాదంపై రాజీ చేసుకోవాలని తమపై చాలా ఒత్తిడి ఉందని వెల్లడి
- బ్రిజ్ భూషణ్ మనుషులు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారన్న సాక్షి మాలిక్

వివరాలు 2లో..



# సర్వేల ఆధారంగా అభ్యర్థులకు కాంగ్రెస్ టికెట్లు

- సర్వేల ఆధారంగా టికెట్లు
- కేటాయింపు నిర్ణయం అధిష్టానందే
- బీఆర్ఎస్ పై నమ్మకం పోయింది
- కేసీఆర్ అవినీతిని జనంలోకి తీసుకెళ్లాలి
- టీమ్ వర్క్ చేస్తేనే గెలుపు సాధ్యం
- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ సర్కారే
- ఏఐసీసీ ఇన్ చార్జి మాణిక్ రావు ఠాక్రే, రేవంత్ రెడ్డి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు అధిష్టానం చేసిన సర్వేల ఆధారంగా ఉంటుందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మాణిక్ రావ్ ఠాక్రే చెప్పారు. తెలంగాణలో ఎన్నికల వాతావరణం వచ్చేసిందని, నాయకులు క్షేత్ర స్థాయిలో గట్టిగా పనిచేయాలని సూచిం చారు. ఇవాళ గాంధీభవన్ లో అసెంబ్లీ, పార్లమెంటు ఇన్ చార్జీలతో పీసీసీ చీఫ్? రేవంత్ తో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల నమ్మకం పోయిందని, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామ,బూత్ కమిటీల ఏర్పాటులో గొడవలు జరగకుండా చూసుకోవాలన్నారు. ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని క్యాడర్ కు చెప్పాలని, వాళ్లను ప్రజలకు వివరించాలని సూచించాలని అన్నారు. కర్నాటక ఎన్నికల్లో టీమ్ వర్క్ తోనే గెలుపు సాధ్యమైందని అన్నారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేసిన వారిని తప్పక గుర్తిస్తామని చెప్పారు. ఇందుకు కర్నాటకలో మంత్రి పదవి పొందిన బోసురాజే ఉదాహరణ అని అన్నారు.

**ఆరు నెలలు కష్టపడితే..**

రాబోయే ఆరు నెలలు చాలా కీలకమని, కష్టపడి పనిచేస్తే కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు తథ్యమని మానిక్? రావు ఠాక్రే నాయకులకు సూచించారు. పార్టీ వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు తమకు కేటాయించిన సెగ్మెంట్లలో పర్యటించడం లేదని ఠాక్రే అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇలా అయితే గెలుపు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.

**పేపర్, చానల్ ద్వారా అబద్ధాల ప్రచారం**

కేసీఆర్ రెండు రోజులకో అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారని ఠాక్రే అన్నారు. తనకు పేపర్, చానల్స్ ఉన్నాయని, వాటి ద్వారా తాను అభివృద్ధి చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఇవన్నీ పచ్చి అబద్ధాలని మీరు అవగాహన కల్పించాలని పార్టీ ముఖ్య నేతలకు సూచించారు. వాటిని జనంలోకి బలంగా తీసుకెళ్లాలని అన్నారు. మనం అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని గట్టిగా చెప్పాలని తెలిపారు. భట్టి యాత్ర వెయ్యి కిలోమీటర్ల సంబురాలు సీఎల్పీ నేతల మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఇవాళ గాంధీ భవన్ లో కేక్ కట్ చేసి

వివరాలు 2లో..

## శరద్ పవార్‌ని చంపేస్తా.. బెదిరించిన బీజేపీ కార్యకర్త



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ ను చంపేస్తామంటూ ఇటీవల సోషల్ మీడియాలో బెదిరింపులు వచ్చాయి. శుక్రవారం తన తండ్రి శరద్ పవార్ వాట్సాప్ లో బెదిరింపు సందేశాలు వచ్చినట్లు కుమార్తె సుప్రియా సూలే చెప్పారు. శరద్ పవార్ భద్రత బాధ్యత

వివరాలు 2లో..

## ఇద్దరు నేతల వల్ల ఏపీ బొక్క బోర్లా పడింది

మరోసారి ఏపీ రాజకీయాలపై హరీశ్ కామెంట్లు

ఒక నాయకుడు హైటెక్ అంటూ ఊదరగొట్టాడని ఎద్దేవా

రాష్ట్ర ప్రజలు తలెత్తుకునేలా కేసీఆర్ చేశారని వ్యాఖ్య

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ మంత్రి హరీశ్ రావు మరో సారి ఏపీ రాజకీయాలపై వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు నేతల వల్ల ఏపీ బొక్కబోర్లా పడిందని ఆయన అన్నారు. గతంలో ఒక నాయకుడు హైటెక్ అంటూ ఊదరగొట్టాడని ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..



## విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం ఏ నాయకుడికీ తగదు

- భారత అంతర్గత రాజకీయాలను విదేశీ పర్యటనల్లో ప్రస్తావించడంపై ఆగ్రహం
- రాహుల్ గాంధీ తమ పూర్వీకుల నుండి నేర్చుకోవాలని సూచన
- భారత్ లో వేసవి తాపాన్ని తప్పించుకునేందుకే విదేశీ పర్యటనలని ఎద్దేవా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తన విదేశీ పర్యటనల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత అంతర్గత రాజకీయాలను ప్రస్తావించడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ తమ పూర్వీకుల నుండైనా నేర్చుకోవాలని సూచించారు. అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు చేసిన విషయం

వివరాలు 2లో..

## కొండెక్కిన చికెన్ ధరలు..

### ఎండల్లోనే మండిపోతున్నాయిగా!

- హైదరాబాద్ లో కిలో చికెన్ రూ.315 పైనే
- కోళ్లు చనిపోవడం, డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక పెరుగుతున్న ధరలు
- వారం రోజుల్లోనే రూ.50 నుంచి రూ.60 దాకా పెరిగిన రేట్లు

వివరాలు 2లో..



## ఆర్ఎస్ ప్రవీణ్ ఉన్నపుడే గురుకులాలు బాగున్నయ్

ఇప్పుడవి భ్రష్టు పట్టాయి

ఒక్క హాస్టల్ కు సొంత భవనం లేదు

ఎంపీ ఆర్. కృష్ణయ్య విమర్శ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీ ఉన్నప్పుడే గురుకులాలు బ్రహ్మాండంగా రన్ అయ్యాయని, ఇప్పుడవి భ్రష్టు పట్టాయని రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..




## మోదీ వచ్చి శంకుస్థాపన చేసినా ఏపీ రాజధాని ముందుకు కదల్లేదు



- శ్రీకాళహస్తి బహిరంగ సభలో జేపీ నడ్డా ప్రసంగం
- ఏపీలో ల్యాండ్ స్కాం, లిక్కర్ స్కాం జరుగుతోందని ఆరోపణలు
- శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని వెల్లడి
- ఏపీకి మోదీ ఏంచేశారో రాష్ట్ర నేతలు వివరించారన్న నడ్డా

వివరాలు 2లో..

## 'ధరణి'పై సీఎం కేసీఆర్ మాటలు పచ్చి అబద్ధాలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ధరణి పోర్టల్ పై సీఎం కేసీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. రెవెన్యూ వ్యవస్థలో కొత్త సమస్యలకు సృష్టికర్త కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. ధరణితో రైతులకు మేలు కన్నా తీవ్ర అన్యాయమే జరిగిందన్నారు. ఎన్నికలు సమీపించే సరికి ధరణి వెబ్ సైట్ పై సీఎం

వివరాలు 2లో..




## తెలంగాణలో బీజేపీ నాయకత్వ మార్పు?

### బండి సంజయ్ కి కేంద్ర మంత్రి పదవి

బీజేపీ రాష్ట్ర చీఫ్ గా డీకే అరుణ

పార్టీ ప్రచార సారథిగా ఇప్పటికే ఈటెల రాజేందర్ నియామకం

నేతలలో అసంతృప్తి నేపథ్యంలో హైకమాండ్ నిర్ణయం

ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం

వివరాలు 2లో..



# మోదీ వచ్చి శంకుస్థాపన చేసినా ఏపీ రాజధాని ముందుకు కదల్లేదు

తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో బీజేపీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఏపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు. రాష్ట్రంలో ల్యాండ్ స్కాం, లిక్కర్ స్కాం జరుగుతోందని ఆరోపించారు. ఏపీలో అభివృద్ధి నిలిచిపోయిందని, శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని జేపీ నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు.
ఆంధ్రప్రదేశ్ ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితి దేశంలో ఎక్కడా లేదని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ వచ్చి శంకుస్థాపన చేసినా రాజధాని ముందుకు కదల్లేదని విచారం వ్యక్తం చేశారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను ఇబ్బందికి గురిచేశారని రోపించారు.
జగన్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు. అనేక ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా ఇవ్వడంలేదని నడ్డా ఆరోపించారు. రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు.
ప్రధాని మోదీ ఎప్పటికీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయరని, దేశమంతా అభివృద్ధి జరగాలనే విధానం వైపు ఆయన మొగ్గుచూపారని నడ్డా వివరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలను మోదీ బాధ్యతాయుత రాజకీయాల వైపు మళ్లించారని పేర్కొన్నారు. ఏపీకి ప్రధాని మోదీ ఏంచేశారో రాష్ట్ర నేతలు వివరించారని నడ్డా వెల్లడించారు.
మోదీ ప్రధాని అయ్యే నాటికి విద్యుత్ లేని గ్రామాలు 19 వేలు ఉండేవని, ఇప్పుడు దేశంలో విద్యుత్ లేని గ్రామమే కనిపించదని తెలిపారు. ఇవాళ దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఫైబర్ కేబుల్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం అందుతోందని వివరించారు.
దేశంలోని 50 కోట్ల మందికి మోదీ సర్కారు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తోందని నడ్డా చెప్పారు. ప్రజల చికిత్సల కోసం కేంద్రం రూ.80 వేల కోట్లు ఖర్చుచేసిందని అన్నారు. ఉజ్వల పథకం కింద 9 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసినట్టు వివరించారు.

# మళ్లీ సోమేశ్ పెత్తనం!

- మొదటి పేజీ తరువాయి
స్టాండింగ్ ఉండి, ఎన్నికలతో ప్రమేయం ఉన్న అధికారులను బదిలీ చేయాలని ఇటీవలే ఈసీ ఆదేశించిన విషయం తెలిసిందే. ఏ కలెక్టర్ ను ఎక్కడికి బదిలీ చేయాలి..? ఆ స్థానంలో ఎవరిని నియమించాలి.. అదనపు కలెక్టర్లుగా ఎవరుంటే లాభం..? ఏ డివిజన్ లో ఏ ఆర్డీవో ఉంటే లాభం.. ఏ తహసీల్దార్ చెబితే వింటారు..? అనే అంశాలపై సీఎంవో సెక్రటరీ, ఒక మంత్రి , సీఎం ముఖ్య సలహాదారు మాత్రమే చర్చించి ప్రతిపాదనలు రెడీ చేసినట్లు తెలిసింది. సీఎస్ తో పాటు సంబంధిత శాఖల సెక్రటరీలు , హెచ్ వోడీల ఒపీనియన్ కూడా తీసుకోకుండానే అంతా సోమేశ్ చెప్పినట్లుగానే ఆ ఫైల్ సిద్ధమైనట్లు సమాచారం. సీఎస్ గా సోమేశ్ వెళ్ళిపోయాక హమ్మయ్యా..? అంటూ ఊపిరి పీల్చుకున్న వారంతా ఇదెక్కడి ఖర్మరా బాబూ.. అంటూ ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు.
జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఇష్యూలోనూ..
ఇటీవల తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలంటూ జూనియర్ పంచాయతీ సెక్రటరీలు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. వచ్చిన వెంటనే ఈ ఇష్యు ని తానే డీల్ చేస్తానని రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ విషయం లోనూ సోమేశ్ తన నిర్ణయాన్నే అమలు అయ్యేలా చూశారు. నిర్దేశించిన టైం లో విధుల్లో జాయిన్ కాకుంటే కొత్తవారిని నియమిస్తామని బెదిరింపులకు పాల్పడటం ఆయన ఆలోచననేనని కొందరు ఉన్నతాధికారులు అంటున్నారు. సీఎస్ తో సహా ఇతర ఉన్నతాధికారులు వేరే పరిష్కార మార్గం ఆలోచించినా.. ఈ విషయాన్నీ తానే డీల్ చేస్తానని సీఎం కు చెప్పానంటూ రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది.

**ధరణి..లిక్కర్ , కమర్షియల్ టాక్స్ లోను జోక్యం ?**

సోమేశ్ సీఎస్ కాకముందు ఏయే శాఖల బాధ్యతలు చూశారో.. వాటన్నింటినీ మళ్లీ తన కంట్రోల్ లోకి తెచ్చుకున్నారు. ఆయా శాఖల రిపోర్టులు అడగడం, వివరాలు తెప్పించుకోవడం, సంబంధిత సెక్రటరీలకి తెలియకుండానే ఆదేశాలు ఇవ్వడం చేస్తున్నారని చర్చ సచివాలయంలో జోరుగా సాగుతున్నది. ఆయన "సీఎం ముఖ్య సలహాదారు కావొచ్చు కానీ మాకు సమాచారం ఇవ్వాలి గా.. హెచ్ వోడి తెలియకుండా చేయడం సరికాదు.. ఇంకా సీఎస్ అనుకుంటున్నారేమో అయన " అని ఒక ఉన్నతాధికారి ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇద్దరు నేతల వల్ల ఏపీ బొక్క బోర్లా పడింది

- మొదటి పేజీ తరువాయి
ఏపీ వాళ్లది ప్రచారం ఎక్కువగా ఉంటుందని, మనది పని ఎక్కువగా ఉంటుందని చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ లకు వెళ్లి చూస్తే తెలంగాణ గొప్పదనం ఏమిటో తెలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు తలెత్తుకునేలా కేసీఆర్ చేశారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పథకాలను కాపీ కొడుతోందని విమర్శించారు. కేంద్ర ఉద్యోగులు, ఇతర రాష్ట్రాల ఉద్యోగుల కంటే ఎక్కువ వేతనాలను తెలంగాణ ఉద్యోగులు పొందుతున్నారని చెప్పారు. తెలంగాణకు రావాల్సిన రూ. 1.30 లక్షల కోట్లను ఇవ్వకుండా కేంద్రం ఇబ్బంది పెడుతోందని హరీశ్ మండిపడ్డారు. ధరణి వల్లే రైతుల సమస్య పరిష్కారం అయిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ దళారీ వ్యవస్థ రాజ్యమేలుతుందని అన్నారు. దేశానికి తెలంగాణ దిక్సూచిగా నిలవాలంటే కేసీఆర్ మూడోసారి రావాలని చెప్పారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ ఉన్నపుడే గురుకులాలు బాగున్నయ్

- మొదటి పేజీ తరువాయి
శనివారం (జూన్ 10న) సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క గురుకుల పాఠశాల నిర్మించలేదని విమర్శించారు. బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆంధ్ర కార్పొరేట్ కాలేజీలను రాష్ట్రం నుంచి తరిమికొడతామని సీఎం కేసీఆర్ చెప్పారని, ఇప్పుడు ఆయా కలశాలల్లోనే ఫీజులు అధికామయ్యాయన్నారు. విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచేందుకే ప్రభుత్వాలు విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు జరిగినప్పుడే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవాటు అవుతాయన్నారు. గతంలో విద్యార్థి నాయకులే నేడు రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. అసెంబ్లీలో దొంగలు, రౌడీలు ఉంటే మేధావులు బయట ఉంటూ సమాజ సేవ చేస్తున్నారన్నారు. బలహీన వర్గాలకు రాజ్యాధికారం దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు గుజ్జ కృష్ణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, పలు విద్యార్థి సంఘల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం ఏ నాయకుడికీ తగదు

- మొదటి పేజీ తరువాయి
తెలిసిందే. దీనిపై అమిత్ షా మండిపడ్డారు. భారత్ లో వేసవి తాపాన్ని తప్పించుకునేందుకు రాహుల్ విదేశీ పర్యటనలు చేస్తున్నారని, అలా వెళ్లిన ప్రతిసారి దేశంపై విమర్శలు గుప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం

# 'ధరణి'పై సీఎం కేసీఆర్ మాటలు పచ్చి అబద్దాలు

- మొదటి పేజీ తరువాయి
కేసీఆర్ మాయ మాటలు చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ కు మళ్లీ అధికారం ఇవ్వకపోతే ధరణిని ఆపేస్తారని, అప్పుడు రైతుబంధు, రైతుబీమా రాదంటూ అబద్దాలను అందంగా వర్ణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు మొదలైన రెండేండ్ల తర్వాత ధరణి వచ్చిందని, మరి ఆ రెండేండ్లు రైతుబంధు, రైతుబీమా ప్రజలకు అందలేదా..? అని ప్రశ్నించారు.
ధరణితో కొత్తగా ఒరిగిందేమీ లేదని, పైగా పక్కా పారదర్శకంగా ఉన్న రైతుల భూములను వివాదస్పద జాబితాలోకి నెట్టివేశారని వైఎస్ షర్మిల ఆరోపించారు. ప్రతీ సోమవారం జిల్లాల కలెక్టరేట్లలో జరుగుతున్న ప్రజావాణికి వచ్చే సమస్యల్లో 90 శాతం ధరణి సమస్యలే ఉంటున్నాయన్నారు. ధరణి సర్వర్ భద్రత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ప్రైవేటు కంపెనీ చేతిలో పెట్టారని, ధరణి డీపీఆర్ ఎవరు రెడీ చేశారు..? ఎక్కడుంది..? దేనీ ఆధారంగా చేశారో ఇప్పటి వరకు బయటపెట్టలేదని వ్యాఖ్యానించారు. ధరణి పని తీరుపై రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేస్తే.. ఒక్క సీఎం కేసీఆర్ సొంత జిల్లాలోనే 35 శాతం సర్వే నంబర్లు గల్లంతైనట్లు తేలిందన్నారు. సిద్దిపేట జిల్లాలో 62 వేల193 మంది రైతులు తమ భూములు తారుమారయ్యాయని దరఖాస్తులు పెట్టుకున్నా పరిష్కారం చూపలేదన్నారు. ధరణి పోర్టల్ లో భూ వివరాల నమోదు తప్పుల తడకగా మారిందని వైఎష్ షర్మిల చెప్పారు. భూములు కొనుగోలు చేసిన వారి పేర్లు కాకుండా పాత పేర్లే కనిపిస్తుండటంతో.. కొన్నవారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. దీనిని సవరించేందుకు ఆప్షన్ కూడా ఇవ్వలేదన్నారు. ధరణిలో స్లాట్ బుక్ చేసుకుని, రద్దు చేసుకుంటే ఆ సొమ్ము వెనక్కి రావడం లేదని చెప్పారు. "ధరణికి ముందు ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ జరిగినా... వాటి మ్యుటేషన్‌ను అడ్డుకునే అధికారం తహశీల్దార్‌కు ఉండేది. కానీ.. ధరణి వచ్చాక రికార్డులు సరిగ్గా ఉంటే తిరస్కరించడానికి వీల్లేదన్న నిబంధనతో ప్రభుత్వ భూములు, నిషేధిత భూముల మ్యూటేషన్ జరగకుండా అడ్డుకునే అవకాశం పోయింది. అన్యాయంగా మ్యూటేషన్ జరిగిందని, జారీ చేసిన పాస్‌పుస్తకం రద్దు చేయాలని ఎవరైనా ఆర్డీవోకు, జాయింట్ కలెక్టర్‌కు గతంలో నివేదించే అవకాశం ఉండేది. ఇప్పుడు ధరణిలో ఆ అవకాశమే లేదు. అభ్యంతరాలుంటే కోర్టులో సవాల్ చేసుకోవాల్సిన పరిస్థితి. రైతులు తమ సొంత పనులు వదులుకొని, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. వారసత్వంగా సంక్రమించిన భూమిని ఆస్తిదారు కుమారులు, ఇతర కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా విక్రయించడానికి వీల్లేదు. అయితే ధరణిలో ఇవేమీ పట్టించుకోకుండా ఎవరి పేరు మీద ఆస్తి ఉంటే... కుటుంబసభ్యుల అనుమతి లేకుండానే విక్రయించుకోవడానికి అవకాశం ఉంది" అని వ్యాఖ్యానించారు.
14 లక్షల ఎకరాల లావణ్య పట్టా భూములను ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని వైఎస్ షర్మిల చెప్పారు. "ధరణి పోర్టల్ పట్టాలకు హద్దులు లేవు. సర్వేతో పాటు మ్యాపులు లేవు. సర్వేయర్స్ లేరు. డిజైన్ చేసే అధికారులు లేరు. సమస్యలపై దరఖాస్తులు తీసుకునే వారు కూడా లేరు. ధరణి వెబ్ సైట్ లో లక్షలాది సర్వే నంబర్లు కనిపించకుండా పోయాయి. దీంతో రైతులు మీ సేవా కేంద్రాలు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు" అంటూ వైఎస్ షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు.

# సర్వేల ఆధారంగా అభ్యర్థులకు కాంగ్రెస్ టికెట్లు

- మొదటి పేజీ తరువాయి
సంబరాలు చేశారు. మార్చి 16న ప్రారంభమైన పాదయాత్ర ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో సాగుతోంది. మొత్తం 1,365 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు.
తీర్మానాలు
1. ఏఐసీసీ సెక్రటరీలుగా నియమితులైన బోసురాజు, నదీం జావిద్ లకు అభినందనలు
2. బోయిన్ పల్లిలోని రాజీవ్ గాంధీ నాలెడ్జి సెంటర్ శంకుస్థాపనకు సోనియాను ఆహ్వానించడం
3. వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు అభినందనలు
4. పార్టీ వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీ తమకు కేటాయించిన సెగ్మెంట్ల నివేదికలను ప్రతి 15 రోజులకు ఒక సారి పంపాలి.

# శరద్ పవార్‌ని చంపేస్తా.. బెదిరించింది బీజేపీ కార్యకర్త

- మొదటి పేజీ తరువాయి
హోం శాఖపై ఉందని, అమిత్ షా జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు. మహారాష్ట్ర హోంమంత్రి, కేంద్ర హోంమంత్రి ఈ విషయంలో కలుగజేసుకోవాలని ఆమె కోరారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలను ఆపేయాలంటూ విమర్శించారు. అయితే ఈ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి బీజేపీ కార్యకర్త అని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎన్సీపీ కీలక నేత, శరద్ పవార్ సోదరుడి కొడుకైన అజిత్ పవార్ కూడా.. ఈ బెదిరింపులకు పాల్పడింది బీజేపీ కార్యకర్త సౌరభ్ పింపాల్కర్ అని ఆరోపించారు. నరేంద్ర దభోల్కర్ కు పట్టిన గతే శరద్ పవార్ కు పడుతుందని పింపాల్కర్ సోషల్ మీడియాలో బెదిరించారని.. అతని సోషల్ మీడియా ఖాతా బయోడెటాలో సౌరభ్ పింపాల్కర్ తనను తాను బీజేపీ కార్యకర్తగా పేర్కొన్నాడని, వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బాధ్యతరహిత ప్రవర్తన తీవ్రంగా ఖండిస్తున్నట్లు అజిత్ పవార్ అన్నారు.
మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన నరేంద్ర దభోల్కర్ అనే వ్యక్తినిన ఆగస్టు 20, 2013లో పూణేలో మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఇద్దరు దుండగులు కాల్చి చంపారు. ఈ బెదిరింపులపై శరద్ పవార్ శుక్రవారం స్పందించారు. బెదిరింపుల ద్వారా ఒకరి గొంతును నొక్కేయడం చేయొచ్చని అనుకుంటే పొరపాటని ఆయన అన్నారు. మహారాష్ట్ర పోలీసులపై తనకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. దేశంలో ప్రతీ పౌరుడికి తన అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. ఈ బెదిరింపులను షిండే-బీజేపీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. శరద్ పవార్ భద్రతకు సీఎం ఏక్ నాథ్ షిండే హామీ ఇచ్చారు. పూణేలోని శివాజీ నగర్ ప్రాంతంలోని శరద్ పవార్ ఇంటి వద్ద భద్రతను పెంచారు. కాగా ఈ విషయం రాజకీయపరంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన తర్వాత.. నిందితుడు పింపాల్కర్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అతని ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ లో ఉంది. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. అమరావతి లా యూనివర్సిటీ పేపర్ లీక్ కేసులో సౌరభ్ సహ నిందితుడిగా ఉన్నాడు.

# విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం ఏ నాయకుడికీ తగదు

- మొదటి పేజీ తరువాయి
ఏ నాయకుడికీ తగదని అన్నారు.రాహుల్ తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. మోదీ నేతృత్వంలో భారత్ లో అనేక మార్పులు వచ్చాయన్నారు. అయినా కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. సెంగోల్ ప్రతిష్ఠాపనను కాంగ్రెస్ వ్యతిరేకించిందని, కానీ దీనిని తొలి ప్రధాని నెహ్రూ ప్రతిష్ఠించాల్సిందన్నారు. ఆయన చేయని పనిని మోదీ చేశారని చెప్పారు. ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడం, డిజిటలైజేషన్, సంక్షేమ పథకాలు, కరోనా వ్యాక్సినేషన్.. ఇలా ఈ విజయాలను కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందన్నారు. మన్మోహన్, మోదీ పాలనను సరిపోల్చుకోవాలని సూచించారు.

# కొండెక్కిన చికెన్ ధరలు..

అప్పట్లో ఎండా కాలం వస్తే చికెన్ ధరలు తగ్గేవి. కానీ కొన్నేళ్లుగా ఎండాకాలం వచ్చిందంటే చాలు రేట్లు కొండెక్కుతున్నాయి. ఈ సారి రికార్డు స్థాయికి చేరిపోయాయి. హైదరాబాద్ లో కిలో ధర రూ.300 దాటేసింది. కొన్ని చోట్ల కిలో చికెన్ ధర రూ.315 నుంచి రూ.330 దాకా పలుకుతోంది. నిజానికి ఎండాకాలంలో వేడి చేస్తుందనే కారణంతో చికెన్ ను కొందరు తినరు. మరోవైపు ఈ ఎండల దెబ్బకి కోళ్లు చనిపోతాయని ఉత్పత్తిని తగ్గిస్తారు. దీంతో సమ్మర్ వచ్చిందంటే రూ.100 నుంచి రూ.150 లోపు మాత్రమే ధరలు ఉండేవి. కానీ కొన్నేళ్లుగా ఎండాకాలంలో ఉత్పత్తి తగ్గుతుంటే.. డిమాండ్ పెరుగుతోంది.దపెరిగిన ఉష్ణోగ్రతలతో కోళ్లు చనిపోవడం, డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం, దాణా ధరలు పెరగడంతో చికెన్ ధరలకు రెక్కలొచ్చాయి. శుక్రవారం రిటైల్ మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్ ధర కిలో రూ.310 పలుకగా.. శనివారం మరో రూ.10 నుంచి రూ.20 దాకా రేటు పెరిగింది. స్కిన్‌తో ఉన్న చికెన్ కూడా రూ.270%--%290 వరకు అమ్ముతున్నారు. వారం రోజుల్లోనే కిలో చికెన్ ధర రూ.50 నుంచి 60 వరకు పెరిగింది. ఇక ఆదివారానికి ఎంత పెరుగుతుందో?

# తెలంగాణలో బీజేపీ నాయకత్వ మార్పు?

:తెలంగాణలో బీజేపీ నాయకత్వం మారనుందా?.. పార్టీలో నేతల మధ్య అసంతృప్తి పెరగడం, అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తుండడంతో రాష్ట్ర బీజేపీలో హైకమాండ్ మార్పులకు శ్రీకారం చుట్టిందా.. అంటే అవుననే వినిపిస్తోంది. పార్టీ అధినాయకత్వంలో మార్పులు తప్పవని ప్రచారం జరుగుతోంది. కీలక నేతల్లో అసంతృప్తిని చల్లార్చేందుకు కీలక పదవుల్లో నేతలను సర్దుబాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు తెలంగాణ బాధ్యతలను అప్పగించాలని, ప్రస్తుతం పార్టీ తెలంగాణ చీఫ్ గా వ్యవహరిస్తున్న బండి సంజయ్ ను కేంద్ర కేబినెట్ లోకి తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈటల రాజేందర్ కు పార్టీ ప్రచార సారథ్య బాధ్యతలను అప్పగించిన విషయం తెలిసిందే.
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో పార్టీలో మార్పులు చేసి, ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీజేపీని పటిష్ఠం చేయాలని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారు. దీంతో రాష్ట్ర నేతలకు వరుసగా ఢిల్లీ నుంచి పిలుపులు అందుతున్నాయి. వరుసగా ఒక్కో నేత ఢిల్లీకి వెళ్లి వస్తుండడంతో రాష్ట్రంలో పార్టీ నాయకత్వ మార్పు జరగనుందని ప్రచారం జరుగుతోంది. ఈ నెల 15న బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖమ్మంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అమిత్ షా పర్యటనకు ముందే తెలంగాణ బీజేపీలో మార్పులపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కేంద్రానికి రెజ్లర్ల అల్టిమేటం!

కేంద్ర ప్రభుత్వానికి రెజ్లర్లు అల్టిమేటం జారీ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చకుంటే ఆసియా గేమ్స్ ను బహిష్కరిస్తామని హెచ్చరించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలంటూ కొన్ని రోజులుగా రెజ్లర్లు ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హర్యానాలోని సోనిపట్ లో మహాపంచాయత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెజ్లర్లు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో సాక్షి మాలిక్ మాట్లాడుతూ.. "సమస్యలను పరిష్కరిస్తేనే మేం ఆసియా గేమ్స్ లో పాల్గొంటాం. ప్రతి రోజూ మానసికంగా మేం అనుభవిస్తున్న బాధలను మీరు అర్థం చేసుకోలేరు" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. తమలో ఐక్యత లోపించిందన్న ఆరోపణలపై స్పందిస్తూ.. బజరంగ్, వినేశ్ ఫొగట్, తాను.. కలిసే ఉన్నామని స్పష్టం చేసింది. "బ్రిజ్ భూషణ్ పై చేసిన ఆరోపణల విషయంలో ఒత్తిడి వల్లే బాలిక (మైనర్ రెజ్లర్) తన మాట మార్చింది. రాజీ చేసుకోవాలంటూ మా మీద చాలా ఒత్తిడి ఉంది. బ్రిజ్ భూషణ్ మనుషులు మాకు ఫోన్లు చేసి, బెదిరింపులకు దిగుతున్నారు" అని వాపోయింది. బ్రిజ్ భూషణ్ ను అరెస్టు చేయకుండా.. నిష్పాక్షిక దర్యాప్తు అనేది సాధ్యం కాదని చెప్పింది.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

(శుభ తెలంగాణ) మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.....ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా హిందూ మతోన్మాదం,ఫాసిజానికి వ్యతిరేకంగా, నూతన జాతీయ విద్యా విధానంలో కాషాయకరణ మార్పులకు నిరసనగా బయ్యారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తుడుం వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజాస్వామ్యం, లౌకిక వాదాన్ని తుంగలో తొక్కి ఆర్ఎస్ఎస్ ,బజరంగ్దళ్ మన ధర్మాన్ని అనుసరిస్తూ ఆదివాసి, గిరిజనులు, దళితులు ,ముస్లింలపై దాడులకు పాల్పడుతూ, కులం, మతం పేరుతో ఉన్మాదాన్ని సృష్టించి రాజకీయంగా పబ్బం గడుపుతున్నారని, బిజెపి నరేంద్ర మోడీ ఎన్నికల ముందు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న ఆమె నేటికీ నెరవేర్చకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అమ్మి వేయడంతో ఉద్యోగుల రోడ్డున ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వ వివిధ రంగాల్లో ఉన్న ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులు అన్నిటిని వెంటనే భర్తీ ఆనాడు బ్రిటిష్ పాలకులకు తొత్తుగా ఉన్న సావర్కర్, గోవర్కర్లను జాతీయ వాదులుగా దేశభక్తులుగా కీర్తించడం భారత సమాజానికి సిగ్గుచేటను భారత రాజ్యం నిర్మాణంలో మొగలుల పాలన చారిత్రక నేపథ్యం ఉన్న చరిత్రలను తొలగించి సావర్కర్ లాంటి దేశద్రోహులను పాఠ్యాంశాలలో



చేర్పించి చరిత్రను కాలగర్భంలో కలిపే విధంగా జాతీయ విద్యా విధానాన్ని సమూలంగా కాషాయీకరణ మార్చుటకు ప్రయత్నం చేస్తూమానవ సంబంధాలపై దెబ్బతీస్తున్నారని వారు విమర్శించారు. భారత కీర్తి ప్రతిష్టలు సాధించిపెట్టిన భారత రెజ్లర్లల పై వేధింపులకు పాల్పడ్డఅనేక నేర ప్రవృత్తి కలిగిన నేరస్తుడు బిజెపి ఎంపీ బ్రిస్భూషణ్ చరణ్ సింగ్ ను భారత ప్రభుత్వం బిజెపి వాడికి అండగా ఉండటం మహిళలపై బిజెపి దేశభక్తి అర్థమవుతుందనీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ రాకేష్, పి వై ఎల్ నాయకులు బండి ప్రభాకర్, జినక.లక్ష్మీనారాయణ ,మహేష్, మురళి ,మంగీలాల్ ,శేషు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సీలింగ్ భూమి దళిత బహుజనుల ఆస్తి అక్రమ నిర్మాణాలు కూల్చి పేదలకు ఇవ్వాలిఅంబేద్కర్ పూల

యువజన సంఘం రాష్ట్ర నాయకులు అమర్నాథ్



(శుభ తెలంగాణ) ప్రభుత్వ సీలింగ్ భూమిని గత కొంతకాలంగా ఇల్లు లేక కిరాయిడ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నటువంటి పేద ప్రజలకు 60 గజాల చొప్పున అందించాలని అంబేద్కర్ పూలే యువజన సంఘం రాష్ట్ర నాయకులు అడాల అమరనాథ్ కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగుడా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రవర్తపూర్ గ్రామంలో గల సీలింగ్ భూమి సర్వే నెంబర్ 1 10 11 లో గల 38 ఎకరాల సీలింగ్ భూమిలో గతంలో ఇదే సర్వే నెంబర్లు 60 గజాల లెక్క ఫ్లాట్లు ఇచ్చినారు అని అట్టి స్థలంలో పేదలు పుస్తెలు అమ్మి బిష్మెంట్లునిర్మించుకొగా తర్వాత వచ్చినటువంటి తెలంగాణ ప్రభుత్వం వీరి ప్లాట్లను తీసుకొని అదే బిష్మెంట్ల రాళ్లతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు డంపింగ్ యార్డ్ నిర్మించి వారి ఆశల్ని గల్లంత చేశారని ఆ బాధితులు దాదాపు 45 రోజులు ఇక్కడే టెంట్ వేసుకొని నిరసనలు తెలియజేసి వారికి మద్దతుగా ఎన్నో ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు ఆరోజు నిలిచాయని అయినప్పటికీ వారికి ఫలితం లేకుండా పోయిందని అలాంటి వారికి అదే సర్వే నెంబర్లు గల మిగతా సీలింగ్ భూమిలో 60 గజాలు చొప్పున ప్రతి ఒక్కరికి అందించి వారిని ఆదుకోవాలని వారు కోరారు కొంతమంది తప్పుడు మార్గంలో వేరే సర్వే నెంబర్లు ప్లాట్లు కొని ఈరోజు ప్రభుత్వ భూమైనటువంటి సర్వే నెంబర్ 10 లోకి అక్రమంగా చొరబడి రాత్రికి రాత్రి తాత్కాలిక గృహాలు నిర్మించుకొని వాటిని రెగ్యులరైజ్ చేసుకునే కుట్ర చేస్తున్నారని వారికి అధికార పార్టీ నాయకులు అండదండలుతో వారు రెగ్యులరైజ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాల కోసం అయినా లేకపోతే స్థానికంగా ఉన్నటువంటి పేద ప్రజలకి ఇల్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, ఇట్టి కార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలు స్థానిక ప్రజలందరూ కూడా మద్దతు తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు,ఇటీవల ఇట్టి విషయం పై కొంతమంది సామాజిక కార్యకర్తలు రెవిన్యూ శాఖ రాష్ట్ర కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా కలెక్టర్ అక్రమ నిర్మాణాలు కూల్చి వేయాలని మేడిపల్లి తహశీల్దార్ కి ఆదేశించారు వారు కూల్చివేతలు ప్రారంభించగానే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అడ్డుకున్నారు ఈ సందర్భంగా మేము అక్రమార్కులకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రతినిధుల హెచ్చరిస్తునం ప్రభుత్వ భూమి ని కాపాడాల్సిన మీరు ప్రభుత్వ అధికారుల విధులకు అడ్డురావడం తగదని ఇట్టి సీలింగ్ భూమిని మీరు కాపాడకపోతే మీకు వచ్చే ఎన్నికల్లో దళిత బహుజన ప్రజలు సరైన సమాధానం చెబుతారు అని హెచ్చరిస్తున్నాము అని తెలిపారు

## ఘనంగా శ్రీ ధ్వజస్థంభం - రాజగోపురం ప్రతిష్ట మహోత్సవం...

మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్....



ఎల్బీనగర్ (శుభ తెలంగాణ) ఎల్బీనగర్ నియోజకవర్గం బి యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం నందు శ్రీ ధ్వజస్థంభం – రాజగోపురం ప్రతిష్ట మహోత్సవ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారుతీ నగర్ కాలనీ ఆలయ కమిటీ ప్రతినిధులు దుర్గా ప్రసాద్, క్రాంతి కిరణ్, మూర్తి, రవి కిరణ్, శ్రీనివాస్, వెంకట రెడ్డి, బ్రహ్మాజీరావు, సరస్వతి, ప్రసాద్ తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బి.ఎన్.ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి



ఇబ్రహింపట్నం, (శుభ తెలంగాణ)యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు పారిజాత అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని వారి కుటుంబాన్నీ పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం కొరకై 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అనంతరం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ముమ్మందు వారి కుటంబానికి ఎల్లవేళల బి ఎన్ ఆర్ ట్రస్ట్ అండ వుంటుందని అన్నారు. ఆర్థిక సాయం అందించిన శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు జోగి రెడ్డి, కో ఆపరేట్ బ్యాంక్ చైర్మన్ కంబాలపల్లి మల్ రెడ్డి,గ్రామ బి అర్ యస్ పార్టీ అధ్యక్షులు పంది సుధాకర్, కరోబార్ నూకం మహేందర,కాళ్ళ జంగయ్య, కొంగరి బిక్షపతి, శ్రీనివాస్ చారి, ములి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల్లో మున్నూరు కాపులు లేరా?

- ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- మున్నూరు మల్లేష్ పటేల్ అందోల్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు



(శుభ తెలంగాణ)తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సంరద్భంగా ప్రభుత్వం మున్నూరు కాపు కులాన్ని విస్మరించిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయం అందజేసే జాబితాలో మున్నూరు కాపు కులాన్ని పొంద పర్చకపోవడంలో ఆంతర్యం ఏమిటని మున్నూరు కాపు అందోల్ నియోజకవర్గం మున్నూరు మల్లేష్ పటేల్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. బీసీ కులాల్లో మున్నూరు కాపు లేరా..? మున్నూరు కాపు లకు కుల వృత్తి లేదా అని ప్రశ్నించారు. వృత్తిదారులకే ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం స్వాగతనీయమని, అందులో మున్నూరు కాపు లను విస్మరించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అధిక ఓటింగ్ శాతాన్ని కలిగి ఉన్న మున్నూరు కాపు లను బీసీ సంక్షేమ శాఖ ఎందుకు పరిగణలోనికి తీసుకోలేదో సమాధానం చెప్పాలని అన్నారు. రూ.లక్షసాయం అందించే కులాల జాబితాలో వెంటనే మున్నూరు కాపు కులాన్ని కూడా చేర్చి ఉత్తర్వులు జారీ చేయాలని, అప్పటి వరకు ఈ పథకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సవరింపు ఉత్తర్వులు జారీచేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కనీసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అయినా మున్నూరు కాపు లకు న్యాయం జరుగుతుందని భావిస్తే, ఇప్పుడు కూడా అన్యాయమే జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మున్నూరు కాపు లకు కనీసం వ్యవసాయ పనిముట్లు,ఎరువులు కూడా కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారని,అకాల వర్షాలు పడి ప్రతి ఏటా తీవ్ర పంట నష్టం జరుగుతుందని పూర్తి గా వ్యవసాయ ఆధారంగా మున్నూరు కాపు లు ఉన్నారని ,పండించిన పంటకు సరైన మద్దతు ధర లేక పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితి ఉన్నదని ఆయన కూడా వ్యవసాయమే ప్రధాన జీవనాధారం గా వృత్తిగా ఎంత కష్ట నష్ట లను ఎదురుకొని వ్యసాయం చేస్తున్నారు . ఇది ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మున్నూరు కాపు లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కావాలనే జాబితాలో చేర్చలేదని విమర్శించారు. ఏ స్థాయిల తప్పిదం జరిగిందో సమీక్షించి వెంటనే మున్నూరు కాపు లకు కూడా రూ. లక్ష ఆర్థిక సాయం అందించేలా నిబంధనలు రూపొందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన ప్రతి కార్యక్రమం లో మున్నూరు కాపులు ముందు ఉన్నారని కనీసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మున్నూరు కాపు లకు మంచి రోజులు వస్తాయని అనుకున్నాం కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత మున్నూరు కాపు లకు నేరుగా ఎలాంటి లబ్ది జరగ లేదని బీసీ డి 20 లో ఉండడం రిజర్వేసన్ వల్ల ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్ష గా మిగిలాయి.మున్నూరు కాపు లు 80 శాతం మంది వ్యవసాయం వృత్తి గా ఉన్న ఎక్కువ మంది కౌలు రైతులు గా , వ్యవసాయ కూలీలుగా గ్రామాల్లో ఉన్నారని కేవలం 10 శాతం ప్రజలు వివిధ రంగాలలో ఉన్నారని రైతే రాజు గా రైతు ప్రభుత్వం గా చెప్పుకుంటున్న బి ఆర్ యస్ ప్రభుత్వం ప్రధాన జీవనాధారం వృత్తి గా వ్యవసాయం చేస్తున్నా మున్నూరు కాపు లను విస్మరించడం భాదకరం అన్నారు. రైతు కుటుంబం లో పుట్టడం తో ఆత్మాభిమానం ఎక్కువ అని ఎన్ని కష్ట లైన మా ప్రధాన వృత్తి వ్యవసాయం వదలడం లేదు అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది అర్థం చేసుకుని మున్నూరు కాపు లకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వ్యసాయమే వృత్తి గా బ్రతుకుతున్న మున్నూరు కాపు లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటన నేపథ్యంలో

- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్



(శుభ తెలంగాణ)ది.12.06.2023వ తేదీన ముఖ్యమంత్రి వర్యులు పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరులో జగనన్న విద్యా దీవెన కానుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా, పల్నాడు జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ నిర్వహించి ఏపీ మోడల్ స్కూల్ వద్ద నిర్మించుచున్న సభా వేదిక మరియు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, పార్కింగ్ ప్రాంతములను ఎస్పీ స్వయంగా పరిశీలించి ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుకు తగు చర్యలు తీసుకోవడం జరిగింది. పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల కొరకు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ . ఈ కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోకుండా తగినంతమంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ని నియమించి, ఎక్కడికక్కడ ట్రాఫిక్ డైవర్షన్స్ సూచించి,రాకపోకలకు అనువైన మార్గాలను సూచించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎక్కడికక్కడ ప్రత్యేక బలగాలు మరియు బిడి టీం వారి సహాయంతో ముమ్మర తనిఖీలు చేపట్టాలని, తగినంతమంది సిబ్బందిచే బందోబస్తు నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ శివశంకర్ ఐఏఎస్ , ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశీల రఘురాం,పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు , సత్తెనపల్లి డి.ఎస్.పి ఆదినారాయణ, ఇతర పోలీసు అధికారులు మరియు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి నివాసంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు



(శుభ తెలంగాణ) చిలకలూరిపేటలో నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండరీపురంలోని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు స్వగృహంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు జరిపారు. నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రత్తిపాటి కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం నందమూరి బాలకృష్ణకు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేస్తున్నారని, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంచి మనసు, ప్రజా సేవతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బాలకృష్ణకు మంచి ఆరోగ్యాన్ని, అభివృద్ధిని అందించాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా బెదరకోట వారి వివాహం రిసెప్షన్...

వధూవరులను ఆశీర్వదించిన టిప జేఏఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనువుల జితేందర్ రావు మంత్రులు,ఎమ్మెల్యేలు...



హనుమకొండ జిల్లా,జూన్ 10 (శుభ తెలంగాణ) ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కె ఎల్ ఎన్ గార్డెన్లో బెదరకోట సునీత జనార్ధన్ అడిషనల్ ఎస్పీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వరంగల్ దంపతుల ద్వితీయ కుమారుడు ప్రఫుల్ వివాహ రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి టి ఏ జే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ రిసెప్షన్ వేడుకల్లో అడిషనల్ ఎస్పీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వరంగల్ కుమారుడు ప్రఫుల్, సుచరిత రిసెప్షన్కు పలువురు రాజకీయ నాయకులు పాల్గొనగా రిటైర్డ్ జే డి అనిమల్ అండ్ హస్బెండ్రి డాక్టర్ టీవీ రామారావు,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి,ఎమ్మెల్యే సతీష్ కుమారుడు టిఆర్ఎస్ నాయకుడు ఇంద్రనీల్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా ఏక వింశతి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు..ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్ (శుభ తెలంగాణ) దిల్ సుఖ్ నగర్, లలితానగర్ లో శ్రీశ్రీశ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం ఏక వింశతి: 21 వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన హోమంలో / పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవిఎఫ్ – ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పూర నర్సింహులు గుప్త, ఆలయ పూర్వ చైర్మన్ చకిలం రమణయ్య, పూర శ్రీనివాస్,వేణు,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..



శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
ఆదివారం | మేడ్చల్
11 జూన్ 2023
www.subhatelangana.in


# సంక్షేమ పథకాలలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్



- జిల్లా కార్యాలయంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం
- ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత పరిపాలన సౌలభ్యం సులభతరం
- ప్రభుత్వ పరిపాలన ప్రజలకు మరింత చేరువ
- దివ్యాంగుల పెన్షన్ ను 4116 కు పెంచిన ఘనత కెసిఆర్ దే
- కేసిఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు

ఇబ్రహీంపట్నం, (శుభ తెలంగాణ)

- తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సమీకృత జిల్లా
- కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో జరిగిన సుపరిపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ,శాసన
- సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ...తెలంగాణలో సుపరిపాలనలో స్వర్ణయుగం
- నడుస్తుందని, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరుపుకుంటున్న సుపరిపాలన దినోత్సవ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత చేపట్టిన సంస్కరణలు, సుపరిపాలన, ప్రజలకు అందుతున్న
- అభివృధి సంక్షేమ కార్యక్రమాలను మననం చేసుకోవడానికే 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల
- చంద్రశేఖర్ రావు పరిపాలనా స్వరూపాన్ని మార్చి వేయడం జరిగిందని, ప్రభుత్వ పరిపాలన ప్రజలకు మరింత చేరువ చేయడానికి ప్రభుత్వ అత్యంత సాహసోపేతమైన
- పరిపాలన సంస్కరణలు అమలు చేసిందని అన్నారు. ఏక కాలంలోనే పరిపాలన విభాగాలలో
- పునర్విభజన చేపట్టిందని అన్నారు. 2016 అక్టోబర్ కు ముందు తెలంగాణలో 10జిల్లాలు ఉండేవని జిల్లా కేంద్రాలకు కార్యాలయాలకు వెళ్లాలంటే 200 నుంచి250 కిలోమీటర్ల దూరం ఉండేదని దీంతో జిల్లా కేంద్రాల అధికారులు గ్రామాలకు
- వెళ్లాలన్న, ప్రజలు జిల్లా కేంద్రాలకు రావలన్న పలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాలు పెరగడంతో పాలన సౌలభ్యం పెరిగిందని జిల్లాలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండటం వలన పరిపాలనకు
- సులభమైందని తెలిపారు.
- ఎక్కడో విసిరేసినట్లుగా ఉన్న రంగారెడ్డి జిల్లా కార్యాలయాలు ఒక చోటకు వచ్చేలా సమీకృతా కలెక్టర్ కార్యాలయ సముదాయాన్ని నిర్మించి ప్రజలకు అందుబాటులో తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. వికేంద్రీకరణతో ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చి నూతన జిల్లాలు,
- డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు, పోలీస్ స్టేషన్లు, కమిషనరేట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికార వికేంద్రీకరణతో అధికారుల మీద ఒత్తిడి తగ్గిందని, పారదర్శకత పెరిగిందని, పనులు సులువుగా అవుతున్నాయన్నారు.
- శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ఇన్నోవా వాహనాలు, నిధుల కేటాయింపు,షీ టీమ్ ల ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ పోలీస్ వాతావరణం కల్పించిందని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా సౌకర్యాలు ఏర్పడ్డాయని,ప్రజలు గ్రామాలలో ఉండడానికి మొగ్గు చూపుతున్నారని, ఇదే తెలంగాణా సాధించిన ప్రగతికి గీటురాయని అన్నారు. నాడు నిర్లక్ష్యానికి గురైన వ్యవసాయ శాఖ నేడు ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతతో అన్ని రంగాల కన్నా ముందుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అనువైన వాతావరణం కల్పించటంతో వెల్లువలా పెట్టుబడులు
- వస్తున్నాయన్నారు. సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ గానిలుస్తుందన్నారు. 3116 రూపాయలు ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను 4116 కుపెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.
- జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత
- ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్ని రంగాలను ఎంచుకొని
- అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుచున్నదని అన్నారు. తెలంగాణ
- రాష్ట్రం ఆవిర్భావం తర్వాత పరిపాలన సౌలభ్యం సులభతరం అయిందని త్వరితగతిన్న
- ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని అన్నారు.
- పరిపాలన సౌలభ్యం కోసం రంగారెడ్డి జిల్లాలో 27 మండలాలు ఐదు రెవెన్యూ డివిజన్లు, 13 మున్సిపాలిటీలు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ లను ఏర్పాటు
- చేసుకోవడం జరిగింది అని కలెక్టర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా సమీకృత
- జిల్లా కార్యాలయాల సముదాయాన్ని అన్ని హంగులతో అధునాతన సదుపాయాలతో కొంగరకలాన్ గ్రామం ఇబ్రహీంపట్నం మండలంలో 35 ఎకరాల విస్తీర్ణంలో 58 కోట్ల
- 20 లక్షలతో నిర్మాణం చేసుకొని గత సంవత్సరం ఆగస్టు 28న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుచే ప్రారంభోత్సవం చేసుకుని జిల్లాపరిపాలన కొనసాగిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుపరస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారం,
- వ్యవసాయం, సాగు, త్రాగు నీరు వైద్య ఆరోగ్య, ప్రతి శాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సులభంగా సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని
- ఈ సుపరిపాలన మరింత వేగంగా ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటున్నని అన్నారు. అదే విధంగా పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి
- పల్లెలను, పట్టణాలను అభివృద్ధి చేసుకుంటు పరిశు భ్రంగా ఉండేట్లు చేసుకున్నామని అన్నారు. పల్లెలో వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు,మరుగుదొడ్లు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు,తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరనాథ్ రెడ్డి, జైపాల్ యాదవ్, అదనపు కలెక్టర్లు
- ప్రతీక్ జైన్, తిరుపతి రావు, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీఓ
- వెంకటాచారి, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల జీవితాలతో అడుగుకున్న రాష్ట్ర ప్రభుత్వం...

- రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి...
- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ...






ఎల్బీనగర్ (శుభ తెలంగాణ) రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తా వద్ద జీఓ.58,59 బాధితులకు మద్దతిస్తూ చేపట్టిన నిరసనగా కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 59 %+.ూ%. అనుసరించి దరఖాస్తు చేసుకున్న పేద ప్రజలందరికీ క్రమబద్ధికరణకు కు అవకాశం కల్పించాలి. నోటిఫిడ్ స్లామ్లలో 60, 120 గజలలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటూ 59 %+.ూ%. ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికీ కేవలం 10% మాత్రమే ఫీజు తీసుకోవాలి. 10% కూడా ఫీజు ను కూడా చేలించలేని వారు ఎవరైనా ఉంటే వారికీ జీఓ. 58 ద్వారా అవకాశం కల్పించాలన్నారు. జీఓ. 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికీ అధిక ఫిజ్జు ను చేలించాలని ప్రభుత్వ నిబ్బంధనలను ఉలంగించి పంపిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భాజపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఘనంగా సుపరిపాలన దినోత్సవం .



(శుభ తెలంగాణ)



- నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం
- రోడ్డు మరియు భవనల డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.
- ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని రోడ్డు మరియు భవనల డిపార్ట్మెంట్ యొక్క సబ్ డివిజన్ కార్యాలయాన్ని అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.
- ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొల్లాపూర్ నియోజక వర్గానికి పరిపాలన సౌలభ్యం కొరకు అనాడు రెవెన్యూ డివిజన్ కోసం ముఖ్యమంత్రి ని కోరగా వారు తక్షణమే మంజూరు చేశారన్నారు.
- కొల్లాపూర్ నియోజకవర్గంలో వందల కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయి,ప్రత్యేకంగా రోడ్ల నిర్మాణం కోసం ఒక ఆఫీసు ఉండాలి,సంబధిత అధికారులు ఉండాలి అని ముఖ్యమంత్రి, మరియు మంత్రి ప్రశాంత్ రెడ్డి కోరిన వెంటనే %=ఒదీ% సబ్ డివిజన్ కార్యాలయాన్ని మంజూరు చేశారన్నారు.
- పాన్ గల్ మండలం కేంద్రంలో %జుణ% అగ్రికల్చర్ కార్యాలయంను ఏర్పాటు చేసుకున్నామని,కొల్లాపూర్ మండలంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేసుకున్నామని అన్నారు.
- సీఎం.కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు.
- పరిపాలనా సంస్కరణలతో తెలంగాణను ప్రగతిపథంలో సీఎం కేసీఆర్ నిలిపారన్నారు.
- నూతన జిల్లాల ఏర్పాటు, నూతన మున్సిపల్ మరియు పంచాయతీ రాజ్ చట్టాలతో, ప్రభుత్వ పరిపాలన ప్రజలకు మరింత చేరువ అయిందని అన్నారు.
- నూతన సెక్రటేరియట్, కలెక్టరేట్లు, జిల్లాల ఎస్పీ ఆఫీసుల నిర్మాణంతో పెరిగిన పరిపాలనా సౌలభ్యం, ప్రజా ప్రయోజనాలు.
- ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలనలో సుపరిపాలన స్వరాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం



- ప్రజా భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన
- సీఎం కెసిఆర్ అధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు మహర్దశ
- సంస్కరణలతో సమృద్ధిగా నిధులు, విధులు, అభివృద్ధి
- కేంద్ర ఆర్థిక సంఘం నిధులకు సమానంగా రాష్ట్ర నిధులు
- చిన్న గ్రామ పంచాయతీకి కూడా నెలకు కనీసం రూ.5 లక్షల నిధులు
- చారిత్రాత్మకంగా ప్రగతి పథంలో పల్లెలు
- మౌలిక సదుపాయాలతో గ్రామాల్లో సకల సౌకర్యాలు
- ఉమ్మడి పాలనలో అధోగతిలో గ్రామాలు
- గ్రామ పంచాయతీలకు భవనాలకు కూడా దిక్కు లేదు
- సీఎం కెసిఆర్ వచ్చాకే, దేశానికి పట్టుగొమ్మలు గా మన పల్లెలు
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, మెటల్ రోడ్లు, మిషన్ భగీరథ నల్లాల కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి

**ఎర్రబెల్లి దయాకర్ రావు**

(శుభ తెలంగాణ) లిరాయపర్తి, తొర్రూరు, కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల (పాలకుర్తి నియోజకవర్గం)

స్వపరిపాలనలో సుపరిపాలన కొనసాగుతున్నది. స్వరాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం ఆవిర్భవించింది. ప్రజా భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేరుకున్నది. సీఎం కెసిఆర్ అధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టింది. పలు సంస్కరణలతో సమృద్ధిగా నిధులు, విధులు వచ్చి అభివృద్ధి అద్భుతంగా కొనసాగుతున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా చారిత్రాత్మకంగా ప్రగతి పథంలో పల్లెలు నడుస్తున్నాయి. మౌలిక సదుపాయాలతో గ్రామాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయి. ఉమ్మడి పాలనలో అధోగతిలో గ్రామాలు ఉండేవి. విధులు, నిధులు ఉండేవి కావు. గ్రామ పంచాయతీలకు భవనాలకు కూడా దిక్కు లేదు. అంత దుర్భర పరిస్థితుల నుండి సీఎం కెసిఆర్ వచ్చాకే, దేశానికి పట్టుగొమ్మలు గా మన పల్లెలు మారాయి. అప్పుడు. ఇప్పుడు గ్రామాలు ఎట్లా ఉన్నాయి? అనే విషయాన్ని ప్రజలు విశ్లేషించుకోవాలి అని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సుడిగాలి పర్యటన చేశారు. రాయపర్తి మండలం మహబూబ్ నగర్ లో, తొర్రూరు మండలం కంఠాయపాలెం, పెద్ద మంగ్యా తండా గ్రామాల్లో, పాలకుర్తి మండలం హరిజన కాలనీ, దేవరుప్పుల మండలం చిప్పరాళ్ళబండ తండా, ధారావత్ తండా తదితర గ్రామాల్లో నూతన గ్రామపంచాయితీ భవనాలను ప్రారంభించి, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నాం. 60 ఏళ్ల ఉమ్మడి పాలనలో మన ప్రాంతం అభివృద్ధి జరగక వెనుకబడిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గారు ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకి అందాలని సంస్కరణలు చేపట్టారు. ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం మన %దీ=ూ% పార్టీ ప్రభుత్వం అత్యంత సాహసోపేతంగా పరిపాలనా సంస్కరణలు అమలు చేసింది. నిధులు, విధులు ఇస్తూ, అభివృద్ధికి పాటు పడుతున్నదన్నారు. ఏకకాలంలోనే పరిపాలనా విభాగాల పునర్విభజన చేపట్టింది. కొత్త పరిపాలనా విభాగాలను కూడా ఏర్పాటు చేసింది. 2016 అక్టోబర్ కు ముందు తెలంగాణలో 10 జిల్లాలున్నాయి.

ఆయా గ్రామాల్లో ప్రారంభోత్సవాలు

మహబూబ్ నగర్ లో రూ. 17.13 కోట్లు, కంటాయపలెం రూ. 41.66 కోట్లు, పెద్ద మ0గ్యా తండా రూ.6.56 కోట్లు, హరిజన కాలనీ రూ.11.3 కోట్లు, చిప్ప రాళ్ల బండ తండా రూ.2.90 కోట్లు, దరావత్ తండా రూ.10.66 కోట్ల విలువైన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, మెటల్ రోడ్లు, మిషన్ భగీరథ నల్లాల కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com